# పత్రికా ప్రకటన

తేది.26.07.2017.

# పోలీసులు బాలలకు స్నేహితులు

*... పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్*

పోలీస్ శాఖ పనితీరు, విధి విధానాల గురించి తెలుసుకునేందుకు ఆసక్తి కనబరచి, ది.26.7.17న పోలీస్ కమీషనర్ కార్యాలయానికి విచ్చేసిన నలందా పాఠశాల విద్యార్థులకు అవగాహన కలిగించడం జరిగింది.

ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు చిన్నారి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించి పోలీసు పనితీరు గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపినందుకు వారికి, ప్రోత్సాహం అందించిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

పోలీస్ శాఖ ద్వారా సమాజసేవ చేయడం సదావకాశమని, వివిధ రంగాల్లో విజయం సాధించిన వారిని ఆదర్శంగా తీసుకుని దేశానికి, రాష్ట్రానికి, సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రస్తుత తరుణంలో వివిధ రంగాల్లో ఆనేక అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఉత్తమ ప్రమాణాలు, ఉన్నత విలులతో చదువుకుని వృద్ధిలోకి రావాలని ఆయన ఆంకాక్షించారు. విజయవాడ నగరంలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన బాలమిత్ర గురించి తెలియజేస్తూ పోలీసులు పిల్లలకు స్నేహితులన్నారు. ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ శాఖ వెబ్‌సైట్ మరియు **4th Lion** మొబైల్ యాప్‌ల గురించి వివరించి వాటి ఉపయోగాల గురించి అవగాహన కలిగించి, విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేయడం జరిగింది.

-- xx --